ఘనంగా కార్గిల్ విజయదివస్

తాండూరు: కార్గిల్ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులు, సెల్యూట్ చేస్తున్న డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, పరిగి: కార్గిల్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న అనిల్‌రెడ్డి-దీప్తిరెడ్డిలు

తాండూరు, జూలై 26: తాండూరు పట్టణ సమీపంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో కార్గిల్ విజయ దివస్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు కార్గిల్ యుద్ధ వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. కార్గిల్ యుద్ధంలో సాధించిన విజయాన్ని 'భారత్ విజయ్‌దివస్' పేరిట పాఠశాల ప్రారంభం నుంచి మంబాపూర్ గ్రామానికి చెందిన కె.వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనవాయితీగా జూలై 26వ తేదీన నిర్వహిస్తూ 'దైవ భక్తి కన్న దేశభక్తి మిన్న' అంటూ విద్యార్థులు సైనిక వేషాధారణలో జాతీయ జెండాలతో పలు ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుంచే విద్యా ర్థుల్లో దేశభక్తి పెంపొందించడం చాల మంచిదన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో ఉంటు మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రవీణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిగి: పరిగిలోని కొడంగల్ చౌరస్తాలో పల్లవి కళాశాల చైర్మన్ కొప్పుల అనిల్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కొప్పుల దీప్తిరెడ్డిలు కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో పల్లవి డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ కేడెట్‌లు కార్గిల్ అమరవీరుల త్యాగాన్ని గుర్తు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.తేజేశ్వర్, ఎన్‌సీసీ ఆఫీసర్ ఎం.బస్వరాజ్, హవాల్‌దార్ నారాయణగౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్‌లో భాగంగా
ప్రతి ఇంటికీ తాగు నీటి సౌకర్యం



గామస్తులతో చర్చిస్తున్న మండల తహసీల్దార్, ఇందూరు స్పెషల్ ఆఫీసర్ కిషన్

పెద్దేముల్, జూలై 26 : జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ప్రతి ఇంటికీ హర్ ఘర్ జల్ కింద తాగు నీటి నల్లా కనెక్షన్ ఉండి వంద ఎల్‌పీసీడీ నీటిని అందించనున్నట్లు మండల తహసీల్దార్ ఇందూరు గ్రామ స్పెషల్ ఆఫీసర్ కె.కిషన్ అన్నారు.శుక్రవారం ఇందూరు గ్రామంలో ప్రభుత్వ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ గ్రామ సభను ఏర్పాటు చేసి పలు అంశాలను గ్రామస్తులతో చర్చించి తీర్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు చెత్తచెదారాన్ని బహిరంగ ప్రదేశాలల్లో వేయరాదని, మురుగు నీటి నిల్వలు ఇండ్ల పరిసరాలలో ఉండకుండా చూడాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు సీజనల్,అంటువ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలరాం,గ్రామ పెద్దలు నరేందర్, ప్రకాశ్, మొగు లప్ప, బందెయ్య, నర్సింహులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సమయానుకూలంగా పౌష్టికాహారాన్ని అందించాలి

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్ మురళీధర్

కులకచర్ల, జూలై 26 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని కులకచర్ల తహసీల్దార్ మురళీధర్ అన్నారు. శుక్రవారంమండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం ద్వారా వచ్చిన పౌష్టికాహారాన్ని చిన్నారులకు సమయానుకూలంగా అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మట్టి పాత్రల్లో నిలిచిన వాన నీటిని పారబోయిస్తున్న ఎంపీడీవో రామకృష్ణ

కులకచర్ల, జూలై 26: గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంతారం గ్రామంలో ఇంటింటికీ తిరిగి పరిసరాలను పరిశీలించారు.ఎక్కువ కాలం నిలిచిన నీళ్లను పార బోయాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని, దీనికి ప్రతి ఇంటికీ ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎల్లమ్మ, పాఠశాల కమిటీ చైర్పర్సన్ జీవిత, వీవోఏ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ వెంకటమ్మ, ఆశవర్కర్ పద్మ, గ్రామ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి జీవితంలో బదిలీలు సాధారణం

పంచాయతీ కార్యదర్శులను సన్మానిస్తున్న మండల అధికారులు, సిబ్బంది

పెద్దేముల్, జూలై 26: ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వ సాధారణమని మండల స్పెషల్ ఆఫీ సర్ సత్యానారాయణ, ఎంపీడీవో జర్నప్ప అన్నారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళ్లిన కార్యాలయ సిబ్బంది,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శు లను, బదిలీపై మండలానికి నూతనంగా వచ్చిన కార్యాలయ సిబ్బంది,పంచాయతీ కార్య దర్శులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జీవితంలో బదిలీలు, పదోన్నతులు సాధారణమని, ఉద్యోగ రీత్యా ప్రతి ఒక్కరూ అంకిత భావంతో ప్రజల మన్ననలను పొందేవిధంగా విధులు నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో మండల ఎంపీవో రతన్‌సింగ్, కందనెల్లి పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొడంగల్‌కు ఎంఐఎం అధినేత ఓవైసీ రాక

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ గుల్షన్

కొడంగల్, జూలై 26: హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ శనివారం కొడంగల్ పట్టణానికి విచ్చేయనున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ గుల్షన్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని రెడ్డి బసిరెడ్డి గార్డెన్స్‌లో మధ్యాహ్నం రెండు గంటలకు పార్టీ సమావేశం ఉంటుందని ఆ సమావేశానికి ఓవైసీ వస్తున్నట్టు తెలిపారు. కావున నియోజకవర్గ ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మెదడువాపు వ్యాధి నివారణకు వ్యాక్సిన్

విద్యార్థులకు వ్యాక్సీన్ వేయిస్తున్న డాక్టర్ మాధురి, సీహెచ్‌వో చంద్రప్రకాశ్, ఎస్‌వో దేవి

కులకచర్ల, జూలై 26 : 15 సంవత్సరాల్లోపు పిల్లలకు మెదడువాపు వ్యాధి నివారణకు వ్యాక్సిన్ ను వేయిస్తున్నట్లు కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మాధురి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ మనీశ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో, ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో డాక్టర్ మాధురి, ఆధ్వర్యంలో రెండవ రోజు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు మెదడు వ్యాధి నివారణకు వ్యాక్సిన్‌ను వేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జూలై 25 నుంచి ఆగస్టు 15వ తేదీవరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందు జాగ్రత్తగా ఈ వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేయించాలని సీహెచ్‌వో చంద్రప్రకాశ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు సహకరించాలన్నారు. కేజీబీవీ పాఠశాలలో 312 మంది విద్యార్థులకు గాను 226 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేయించామన్నారు. కులకచర్ల ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో 277 మందికి 181 మంది విద్యార్థులకు, బాలికల ఉన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థులకు గాను 102 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ పాఠశాల ఎన్‌వో దేవి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, సుందర్‌రాజ్, సూపర్ వైజర్స్ యాదమ్మ, ఏఎన్‌ఎంలు సుజాత, బి సుజాత, జంగమ్మ, గౌరీ, మంగమ్మ, జ్యోతి రత్న, హెల్త్‌అసిస్టెంట్ వెంకటయ్య, శ్రీలత, చామంతి, ఆశవర్కర్‌లు స్వరూప, సునీత, బాలమణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.



దోమ, జూలై 26 : మండల కేంద్రానికి చెందిన బోయిని సంతోష్‌కుమార్ ఇటీవల ఫైర్ సర్వీస్ డిపార్టుమెంట్‌లో డ్రైవర్ ఆపరేటర్ పోస్టుకు ఎంపికై నాలుగు నెలలుగా ట్రైనింగ్ తీసుకోగా శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఫైర్ డిపార్టుమెంట్ అధికారి సూర్యప్రకాష్‌రెడ్డి, ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం,జూలై 26 : మండల పరిధిలోని బొపునారం గ్రామానికి చెందిన ఎం వెంకటమ్మ అనారోగ్యంతో చికిత్స ఖర్చులు కొరకు సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోవడంతో ప్రభుత్వం రూ 2.50 లక్షల ఎల్‌వోసీ నిధులను మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

అభివృద్ధి పనుల పరిశీలన

నవాబుపేట, జూలై 26: మండల కేంద్రంలోని దాతాపూర్, పుల్‌మామిడి గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి పనులను జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సుధీర్ పరిశీలించారు. శుక్రవారం మండల కేంద్రానికి వచ్చిన ఆయన రెండు గ్రామాల్లో జరిగిన సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం వంటి వాటిని పరిశీలించి నాణ్యతపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, పంచాయతీ ఏఈ ప్రణీత్, సంబంధిత కాంట్రాక్టర్, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

బకాయి నిధులను మంజూరు చేయాలి

మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేస్తున్న తెలంగాణ పంచాయతీరాజ్ నాయకులు

కులకచర్ల, జూలై 26: ప్రజాప్రతినిధులకు సంబంధించిన గౌరవ వేతనాలు మంజూరు చేయడంతో పాటు పంచాయతీలకు బకాయి నిధులను మంజూరు చేయాలని తెలంగాణ పంచాయతీరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌ల పదవీ కాలం ముగిసిన వారికి ఇవ్వాల్సిన గౌరవ వేతనాలను ఇవ్వలేదని, వీటిని మంజూరు చేయాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. అలాగే సర్పంచులకు, ఎంపీటీసీలకు, ఎంపీపీలకు, జడ్పీటీసీలకు ఇస్తున్న గౌరవ వేతనాల బకాయిలను ఇవ్వాలని అన్నారు. దీనితో పాటు గ్రామ పంచాయతీల్లో వారు చేసినటువంటి వివిధ అభివృద్ధి పనులకు ఇప్పటివరకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని వారికి బిల్లులు అందేవిధంగా చూడాలని మంత్రిని కోరారు. దీనికి మంత్రి స్పందిస్తూ వారం రోజుల్లో నిధులు, గౌరవ వేతనాలు మంజూరయ్యేవిధంగా చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ చాంబర్ సలహాదారు పునుకూరు అశోక్‌రావు పాల్గొన్నారు.

రైతు బీమాపై గ్రామస్తులకు అవగాహన

ముకుందాపూర్, జక్కేపల్లి రైతులకు రైతుబీమాపై అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయాధికారి యాదగిరి

యాలాల, జూలై26: అర్హులైన రైతులు రైతు బీమా కోసం నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి యాదగిరి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముకుందాపూర్, జక్కేపల్లి గ్రామాల్లో రైతులకు రైతుబీమాపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... జూన్ 30వ తేదీలోపు కొత్తగా పట్టా పుస్తకం పొందిన రైతులు రైతు బీమాకు నమోదు చేసుకోవడానికి ఆగస్టు 5వ తేదీ, రెన్యూవల్ కోసం జూలై 30 చివరి తేదీగా గుర్తించాలన్నారు. రైతులు నేరుగా సంబంధిత పత్రాలతో వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. రైతుబీమా పథకంలో రైతు వయసు ఆగస్టు 14, 1965 నుంచి ఆగస్టు 14, 2006 మధ్యలో జన్మించిన వారై ఉండాలన్నారు.

దొంగతనానికి వచ్చి..
రూ.20 పెట్టి పోయిండు

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో

బడంగ్‌పేట, జూలై 26: మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న ఓ హోటల్‌లో దొంగతనం చేసేందుకు వచ్చిన ఓ దొంగకు ఒక్కపైసా కూడా దొరకలేదు. తినేందుకు తిండి కూడా దొరకలేదు. ఒక్కపైసా కూడా దొరకలేదు.. అని సీసీ కెమెరా ముందు సైగలు చేశాడు. ఆ తర్వాత ఫ్రిడ్జిలో ఉన్న వాటర్ బాటిల్ తీసుకొని.. ఆ బాటిల్ ఖరీదు రూ. 20లు టేబుల్‌పై పెట్టి వెళ్లిపోయాడు. ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇలాంటి దొంగలు కూడా ఉంటారా.. అన్ని ప్రజలు చర్చించుకుంటున్నారు. వివరాలిలా ఉన్నాయి..

హోటల్‌లో దొంగతనం చేసేందుకు వచ్చిన వ్యక్తి తన వద్దనున్న ఇనుప రాడ్‌తో తాళాలు పగుల గొట్టి హోటల్‌లోకి ప్రవేశించాడు. దాదాపు మూడు గంటల పాటు హోటలంతా తిరిగాడు. అతడికి ఏమీ దొరకలేదు. అతడికి సీసీ కెమెరాలు కనిపించాయి. చేతులకు గ్లౌజ్‌లు వేసుకొని, ముఖం కనిపించకుండా మాస్క్ ధరించాడు. ఇంట్లో ఒక్క రూపాయి కూడా దొరకలేదంటూ సీసీ కెమెరా ముందు సైగలు చేశాడు. చివరకు ఫ్రిడ్జి వద్దకు వెళ్లి.. వాటర్ బాటిల్ తీసుకున్నాడు. అటు ఇటు తిరిగాడు. ఏమీ లేవన్నట్టూ చేతులు ఊపుతూ తన పర్సులోంచి రూ. 20 తీసి టేబుల్‌పై పెట్టి వెళ్లిపోయాడు. సీసీ కెమెరాకు చిక్కిన ఈ వీడియో దృశ్యం ఇప్పుడు సోషల్ మీడియా చక్కర్లు కొడుతోంది. కొత్త రకం దొంగలొచ్చారంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **Kolukondi Manicyam** is the owners of H.no.8-61/H, land admeasuring 726 Sq.yds., Situated at Doma Village and Mandal, Vikarabad District, who acquired the same vide Registered Release Deed no. 1161/2023 Dated 31-5-2023 The original link document Registered Sale Deed no. 851/2006 Dated 17-3-2006 is lost.

Whosoever has found the above mentioned original document and whoever has got any claims or rights over the above mentioned property. Please contact J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.

ఘనంగా పోచమ్మతల్లి బోనాలు

కులకచర్ల, జూలై 26 : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం పోచమ్మతల్లికి బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతారం, తిర్మలాపూర్, చాపలగూడెం గ్రామాలతో పాటు ఇతర గ్రామాల్లో అమ్మవారికి మహిళలు పెద్ద సంఖ్యలోబోనాలతో ఊరేగింపుగా వెళ్లి ప్రదక్షిణ చేసి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962